వాస్తవాలు పలుకు
DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 23-05-2026

## ఆర్టీఐకి తప్పుడు సమాచారం ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం
- రాష్ట్ర సమాచార కమిషనర్లకు వినతిపత్రం అందజేసిన వడ్లకొండ మహేందర్ గౌడ్



4



# పడకేసిన పర్యాటక అభివృద్ధి..!

## టూరిజం ఏరియాల అభివృద్ధి ఎక్కడ..?

- తు తు మంత్రంగా సాగుతున్న పనులు
- దేశ విదేశాల నుంచి భారీగా పర్యాటకుల రాక
- లక్నవరం, మేడారం, బోగతా వద్ద సౌకర్యాల కొరత
- సూరగొండయ్య గుట్టకు రోడ్డు దుస్థితి
- తాడ్వాయి అటవీ హట్స్ అభివృద్ధి నిలిచిపోయిందా..?
- తాగునీరు, రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న టూరిస్టులు
- చెట్ల కిందే గడుపుతున్న కుటుంబాలు
- కోట్ల నిధులు విడుదలైనా పనులు ఎక్కడ..?
- టూరిజం శాఖ పనులపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- పర్యవేక్షణ చేయని జిల్లా అధికారులు
- ప్రకృతి అందాలు ఉన్నా అభివృద్ధి మాత్రం సున్న

2

ఏటూరునాగారం క్రైమ్ , మే 22 (డీడీ9 వార్త):

పర్యాటక ప్రాంతాలకు పేరుగాంచిన ములుగు జిల్లాలో అభివృద్ధి పనులు పూర్తిగా పడకేశాయనే విమర్శలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దేశ విదేశాల నుంచి ప్రతిరోజూ వందల సంఖ్యలో పర్యాటకులు ములుగు జిల్లాకు తరలివస్తున్నప్పటికీ, అక్కడ కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్నవరం సరస్సు, రామప్ప దేవాలయం, మేడారం, దామెరవాయిలోని సూరగొండయ్య గుట్ట, బోగతా జలపాతం, మల్లూరు గుట్ట, తాడ్వాయి అటవీ హట్స్ వంటి ప్రాంతాలు ప్రకృతి అందాలతో ఆకట్టుకుంటున్నప్పటికీ, అభివృద్ధి మాత్రం కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల నిధులు విడుదలవుతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్నా, పనులు మాత్రం “తు తు మంత్రం”లా సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

ధాన్యం కాలిపోయిన సంఘటన బాధాకరం

రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటుంది

4





## భగత్ సింగ్ కాలనీలో పూర్తి అయిన సీసీ రోడ్డు

డిడి 9 వార్త కథనానికి స్పందన

3

## "శ్రీ శ్రీ శ్రీ లలిత పరమేశ్వరి" అమ్మవారి ప్రత్యేక పూజ & హోమం

ముఖ్య అతిథిగా పాల్గొన్న మణుగూరు సింగరేణి GM రామచందర్ దంపతులు.



4





# తరిగొప్పుల లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా

జనగామ మే 22(డిడి 9 వార్త) బ్యూరో

జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండలం గండిరామారం పంప్ హౌస్ వద్ద కొనసాగుతున్న దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ఫేజ్ 1 పనులను ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేసి జూలై 15లోపు ఎత్తైన ప్రాంతాలకు సాగునీరు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే తరిగొప్పుల లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూపకల్పన జరిగిందని తెలిపారు. రూ.110 కోట్లతో మూడు మినీ ఎత్తిపోతల పథకాలు మంజూరు చేసి జనగామ, హన్మకొండ జిల్లాల ఎత్తైన ప్రాంతాలకు శాశ్వత సాగునీరు అందించే ప్రణాళిక సిద్ధం చేశామని పేర్కొన్నారు.గండిరామారం రిజర్వాయర్ ఆధారంగా రూ.63.80 కోట్లతో చేపట్టిన లిఫ్ట్1 ద్వారా తరిగొప్పుల మండలంలోని పలు గ్రామాలు, తండాలకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు. తొలి దశలో 4 వేల ఎకరాలకు నీరు అందించి, భవిష్యత్తులో మరో 10 వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందని వెల్లడించారు.పనులు మరో రెండు నెలల్లో పూర్తయ్యే అవకాశముందని ఇంజినీర్లు తెలిపినట్లు పేర్కొంటూ, రైతులకు త్వరితగతిన సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పడకేసిన పర్యాటక అభివృద్ధి..!

- టూరిజం ఏరియాల అభివృద్ధి ఎక్కడ..?
- తు తు మంత్రంగా సాగుతున్న పనులు
- దేశ విదేశాల నుంచి భారీగా పర్యాటకుల రాక
- లక్నవరం, మేడారం, బోగతా వద్ద సౌకర్యాల కొరత
- సూరగొండయ్య గుట్టకు రోడ్డు దుస్థితి
- తాడ్వాయి అటవీ హట్స్ అభివృద్ధి నిలిచిపోయిందా..?
- తాగునీరు, రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న టూరిస్టులు
- చెట్ల కిందే గడుపుతున్న కుటుంబాలు
- కోట్ల నిధులు విడుదలైనా పనులు ఎక్కడ..?
- టూరిజం శాఖ పనులపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- పర్యవేక్షణ చేయని జిల్లా అధికారులు
- ప్రకృతి అందాలు ఉన్నా

అభివృద్ధి మాత్రం సున్న

ఏటూరునాగారం క్రైమ్, మే 22 (డిడి9 వార్త):

పర్యాటక ప్రాంతాలకు పేరుగాంచిన ములుగు జిల్లాలో అభివృద్ధి పనులు పూర్తిగా పడకేశాయనే విమర్శలు రోజురోజుకు పెరుగుతున్నాయి.దేశ విదేశాల నుంచి ప్రతిరోజూ వందల సంఖ్యలో పర్యాటకులు ములుగు జిల్లాకు తరలివస్తున్నప్పటికీ, అక్కడ కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లక్నవరం సరస్సు, రామప్ప దేవాలయం, మేడారం, దామెర వాయిలోని సూరగొండయ్య గుట్ట, బోగతా జలపాతం, మల్లూరు గుట్ట, తాడ్వాయి అటవీ హట్స్ వంటి ప్రాంతాలు ప్రకృతి అందాలతో ఆకట్టుకుంటున్నప్పటికీ, అభివృద్ధి మాత్రం కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కోట్ల రూపాయల నిధులు విడుదలవుతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్నా, పనులు మాత్రం “తు తు మంత్రం”లా సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి.

పర్యాటకులు కుటుంబాలతో, స్నేహితులతో ఎంతో ఖర్చు పెట్టుకుని ములుగు జిల్లాకు చేరుకుంటే, అక్కడ తాగునీరు, రోడ్లు, విశ్రాంతి కేంద్రాలు, పారిశుద్ధ్య సౌకర్యాలు లేక అడవుల్లో చెట్ల కిందే గడపాల్సి వస్తోందని అంటున్నారు. ముఖ్యంగా సూరగొండయ్య గుట్టకు వెళ్లే రహదారి దారుణంగా ఉందని, గుట్టపై ఎలాంటి సౌకర్యాలు లేవని వాపోతున్నారు.

తాడ్వాయి అటవీ హట్స్ అభివృద్ధి కూడా పూర్తిగా నిలిచిపోయిందని స్థానికులు చెబుతున్నారు. మేడారంలోని హరిత హోటల్ మాత్రమే కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, జంపన్న వాగులో నీటి సమస్య ఉందని పర్యాటకులు పేర్కొంటున్నారు. మల్లూరు గుట్టలో లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సరైన వసతులు లేవని, కొండపర్తి సమీపంలోని జలగలంచ వాగు ప్రాంతం సహజసిద్ధమైన అందాలతో ఆకట్టుకుంటున్నప్పటికీ అభివృద్ధి లేక నిర్లక్ష్యానికి గురవుతోందని అంటున్నారు.

పర్యాటక శాఖ, అటవీ శాఖలు చేపట్టిన పనులు నాణ్యతలేకుండా సాగుతున్నాయని, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో ఉన్న ఉన్నతాధికారులు పర్యాటక ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించి ఉంటే అసలు పరిస్థితి తెలిసేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

వందల కోట్ల నిధులు విడుదలైనట్లు చెబుతున్న ప్రభుత్వం, ఆ నిధులు ఎక్కడ ఖర్చయ్యాయో స్పష్టత ఇవ్వాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో టూరిజం అభివృద్ధిపై మ్యాప్ ద్వారా సమీక్ష నిర్వహించినప్పటికీ, అది కేవలం సమావేశాలకే పరిమితమవుతుందా లేక నిజంగా అభివృద్ధి పనులకు దారితీస్తుందా అన్నది చూడాల్సి ఉందని ప్రజలు అంటున్నారు.

ప్రకృతి అందాలతో నిండిన ములుగు ఏజెన్సీ ప్రాంతం తెలంగాణ పర్యాటక రంగానికి మణిహారంగా నిలిచే సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పర్యాటక అభివృద్ధి పూర్తిగా పడకేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.









# పెరిగిన వేతనాలు పరిశ్రమల కార్మికులకు మాత్రమే వర్తింపు

- కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం మోసం చేసింది
- ఏఐటియూసి నేత వనంపల్లి జైపాల్ రెడ్డి




రాజేంద్రనగర్ మే 22 డిడి 9 వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపు కేవలం పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని,ప్రభుత్వ రంగ కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వర్తించదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి,మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.16 వేల కనీస వేతనంలో ఈఎస్ఐ,పీఎఫ్ కోతల తర్వాత కార్మికుడికి చేతికి వచ్చేది సుమారు రూ.13 వేలే అవుతుందన్నారు. హైదరాబాద్‌లో జీవించాలంటే కనీసం రూ.26 వేల వేతనం అవసరమని పేర్కొన్నారు.

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామపంచాయతీలు, జలమండలి,తదితర శాఖల్లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈ వేతనాలు వర్తించకపోవడం అన్యాయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండో పీఆర్సీ అమలు చేసి,అన్ని వర్గాల కార్మికులకు కనీసం రూ.26 వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# కుల మతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటిన సేవా కార్యక్రమం..

- ఎస్ కే లఫా చారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో 10 000 రూపాయల ఆర్థిక సాయం అందజేత.

మణుగూరు.మే 22 (డి డి 9వార్త)

భద్రాద్రి జిల్లా, సారపాకలో ని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఇటీవల నిర్వహించిన ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నర్మదా గారికి ఎస్కే లఫా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న యునైటెడ్ ముస్లిమ్స్ అసోసియేషన్ తరపున ₹10,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ ప్రమాదంలో నర్మదా గారికి రెండు కాళ్లు మరియు ఛాతి పక్కటెముకలు విరిగిపోవడంతో ఆమె ప్రస్తుతం మంచానికే పరిమితమయ్యారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారడంతో పాటు ఇద్దరు చిన్న పిల్లల పోషణ కూడా భారంగా మారింది.

ఈ విషయాన్ని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి, కుల మతాలకు అతీతంగా బాధలో ఉన్న కుటుంబానికి చేయూత నందించాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, “మనుషులంతా ఒక్కటే... కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి మనిషి బాధ్యత” అని పేర్కొన్నారు.అలాగే, ఈ సహాయం సమాజంలో ఐక్యత, సోదరభావం మరియు మానవత్వం అనే గొప్ప సందేశాన్ని అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్, మరియు స్థానిక ప్రజలు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, ఉపసర్పంచ్ ఎంఎంటి రమేష్, రిటైర్డ్ సీనియర్ నాయకులు అజీజ్ గారు, ITC కార్మిక సీనియర్ నాయకులు నాగూరు వలి, ట్రస్ట్ అధ్యక్షులు లాల్ మహ్మద్ గారు, మరియు ట్రస్ట్ సభ్యులు మహబూబ్ అలీ, రజాక్, రఫీక్, నసీర్, అజీమ్, బషారత్ ,తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ కాలనీలో పూర్తి అయిన సీసీ రోడ్డు

- డిడి 9 వార్త కథనానికి స్పందన





కంకర పరిచారు రోడ్డు వేయకుండా కాలయాపన చేస్తుండ్రు

- రూ.22.20 లక్షలతో శంకుస్థాపన చేసి 10 నెలలు
- శిలాఫలకానికే పరిమితమైన పనులు
- పిల్లలు ఆడుకోవడానికి ఇబ్బందిగా మారిన వైనం
- రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న కంకర రోడ్డు
- తక్షణమే రోడ్డు వేయాలంటున్న
- భగత్ సింగ్ కాలని అధ్యక్షులు రవీందర్ కుమార్,ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్

రాజేంద్రనగర్ ఏప్రిల్ 13 డిడి 9 వార్త

**రాజేంద్రనగర్, మే 22 డిడి 9 వార్త**

గత నెల 13 వ తేదీన డిడి 9 వార్తలో ప్రచురితమైన "శంఖుస్థాపనకే పరిమితమైన సీసీ రోడ్డు" కథనానికి అధికారులు స్పందించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కిస్మత్‌పూర్ భగత్‌సింగ్ కాలనీలో నెలలుగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను వేగవంతం చేసి పూర్తి చేశారు.ః గతంలో కంకర రోడ్డు కారణంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.దుమ్ము, ధూళితో ప్రమాదాలు, రాకపోకల సమస్యలతో ప్రజలు అవస్థలు పడగా,డిడి 9 వార్త పత్రికలో కథనం వెలువడిన అనంతరం అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను పూర్తి చేశారు.కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు అందుబాటులోకి రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పిల్లలు, వృద్ధులు,వాహనదారులకు ఇప్పుడు రాకపోకలు సులభంగా మారాయని స్థానికులు తెలిపారు.సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన డిడి 9 వార్త దిన పత్రికకు కృతజ్ఞతలు తెలిపిన,కాలనీ అధ్యక్షుడు రవీందర్ కుమార్, ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్. కాలని వాసులు.

# 24 నుంచి హెచ్‌సీఏ ఆధ్వర్యంలో ఉచిత క్రికెట్ శిబిరం

**భద్రాచలం, మే 22 డిడి9 వార్త**



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం కాలేజీ గ్రౌండ్ లోని చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ వద్ద ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ శిబిరం ఈనెల 24 నుంచి నిర్వహిస్తున్నట్లు హెచ్‌సీఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి చెరుకూరి వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి వారికి నాణ్యమైన క్రికెట్ శిక్షణ అందించడం ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. భద్రాచలంలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ ఫ్రీ క్రికెట్ కోచింగ్ లో కోచ్ లు చరణ్ తేజ, రవితేజ, శ్రీకాంత్, శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. చిన్నారులు, యువతి,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రికెట్ లో మెరుగైన నైపుణ్యాలు సాధించాలని చెరుకూరి వెంకట్ కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల గోస

- ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి
- చలసాని విష్ణుమూర్తి

**రాజేంద్రనగర్, మే 22 డిడి 9 వార్త**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని టీఆర్‌ఎస్(తెలంగాణ రక్షణ సేన)పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి చలసాని విష్ణుమూర్తి ఆరోపించారు.శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు పెద్ద ఎత్తున ధాన్యాన్ని తరలించినప్పటికీ,అందులో సగం కూడా కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు.ధాన్యం నాణ్యతా ప్రమాణాల పేరుతో, పూర్తిగా ఆరబెట్టిన ధాన్యానికీ 'తేమ ఎక్కువగా ఉంది' అంటూ క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు.కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కూడా లేక రైతులు,కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.త్రాగునీరు,నిలువ నీడ వంటి ప్రాథమిక



వసతులు కూడా అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల భయంతో ధాన్యం తడిసిపోతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ధాన్యం రక్షణ కోసం అవసరమైన టార్పాలిన్లు కూడా ప్రభుత్వం అందించకపోవడం దారుణమన్నారు.

అదేవిధంగా,ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో డబ్బులు ఎప్పుడు జమ అవుతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సన్న రకం వరికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్‌ను రైతుల బ్యాంకు ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి,కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ బ్యాగులను తక్షణమే అందుబాటులోకి తేవాలని కోరారు.రైతులను వేధిస్తున్న మిల్లర్లు,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో టీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, మే 22 డిడి9 వార్త**

భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. భద్రాచలం పట్టణంకు చెందిన ఆరుగురు వ్యక్తుల పేరిట వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.



# టీఆర్పీ సభ్యత్వ నమోదు ప్రారంభం – కట్ల సదానంద్

**జనగామ మే 22(డిడి 9 వార్త ) బ్యూరో**

ప్రతి సభ్యుడికి రూ.5 లక్షల ప్రమాద బీమా జూన్ 2 మహా పాదయాత్ర విజయవంతం చేయాలి జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రూ.200తో సభ్యత్వ నమోదు చేపట్టగా, ప్రతి సభ్యుడికి రూ.5 లక్షల ప్రమాద బీమా, అంగవైకల్యానికి రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని పేర్కొన్నారు. జూన్ 2న నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇ కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యక్షుడు మంద దిలీప్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బబ్బులు, పట్టణ అధ్యక్షుడు కృష్ణ, యూత్ మండల అధ్యక్షుడు ముక్క విష్ణువర్ధన్, గణపురం మండల అధ్యక్షుడు శాడ నరేష్, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, రఘునాథపల్లి మండల అధ్యక్షుడు అశోక్ శంకరి గౌడ్, నర్మెట మండల అధ్యక్షుడు శ్రీకాంత్, పాల్గొన్నారు.





# ములుగు జిల్లా వాజేడు మండలం: డంపింగ్ యార్డులను సక్రమంగా నిర్వహించాలని మూడు గ్రామపంచాయతీ సెక్రటరీలకు వినతి

**వాజేడు మే 22 (డిడి9 వార్త):•**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని ధర్మవరం నుండి చెరుకూరు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్త చెదారం వేస్తుండటంతో దుర్గంధం వ్యాపించి, వాతావరణ కాలుష్యం ఏర్పడుతోందని స్థానిక యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. చెత్తలో ప్లాస్టిక్ సంచులు ఉండటంతో పశువులు వాటిని తిని అనారోగ్యానికి గురవుతున్నాయని పేర్కొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా చెత్త వేస్తున్న వ్యక్తులు, వ్యాపారులపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, పశువులు మరియు పర్యావరణాన్ని కాపాడేలా చర్యలు చేపట్టాలని యువకులు కోరారు. అలాగే చెత్త చెదారాన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి, తడి చెత్త-పొడి చెత్తను వేరు చేసి ఆదాయం సమకూరే విధంగా నిర్వహణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



ఈ మేరకు ధర్మవరం, అయ్యవారిపేట, చింతూరు గ్రామపంచాయతీల యువకులు ఆయా గ్రామపంచాయతీ సెక్రటరీలకు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరారపు చంద్రశేఖర్, ముత్తెబోయిన మహేందర్, కుమ్మరి శ్రీనాథ్ పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్యకు వైభవంగా పట్టాభిషేకం

- స్వామి వారిని దర్శించుకున్న సినీ దర్శకులు మారుతి, నటుడు సప్తగిరి

**భద్రాచలం , మే 22 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి శుక్రవారం పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామి వారికి పట్టాభిషేకం నిర్వహించారు. తొలుత స్వామి వారిని అందంగా అలంకరించి నిత్యకల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చి, తొలుత నిత్యకల్యాణం నిర్వహించారు. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం పట్టాభిషేకంను వైదిక సిబ్బంది నిర్వహించారు. ఈ సమయంలో స్వామి వారికి పలు ఆయుధాలను సమర్పించారు. అలాగే స్వామి వారిని ప్రముఖ సినీ దర్శకులు మారుతి దంపతులు, హాస్య నటుడు, సప్తగిరి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్ మారుతి, నటుడు సప్తగిరి విలేకరులతో మాట్లాడుతూ పుష్యమి నక్షత్రం రోజున భద్రాద్రి రామయ్యను దర్శించుకోవడం పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనడం తమ పూర్వజన్మ సుప్రతమని వారు పేర్కొన్నారు.



# ఆర్టీఐకి తప్పుడు సమాచారం ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం
- రాష్ట్ర సమాచార కమిషనర్లకు వినతిపత్రం అందజేసిన వడ్లకొండ మహేందర్ గౌడ్

**పెద్దపల్లి బ్యూరో, మే 22 (డిడి9 వార్త):**

పెద్దపెల్లి జిల్లాలోని ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్ టి పి సి సంస్థలు, మండల కార్యాలయాలు, మున్సిపాలిటీ అధికారులను సమాచార హక్కు చట్టం2005 కింద గత రెండేళ్లుగా సమాచారం కోరుతున్నప్పటికీ, సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుడు వివరాలు అందిస్తున్నారని వడ్లకొండ మహేందర్ గౌడ్ ఆరోపించారు.

ఈ విషయమై హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీ.వి శ్రీనివాసరావులను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

సంబంధిత శాఖలపై సమగ్ర విచారణ చేపట్టి, ప్రజలకు ఆర్టీఐ చట్టం ద్వారా చట్టబద్ధంగా సరైన సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్లను కోరినట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కండె సాగర్ తదితరులు పాల్గొన్నారు.







# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు.మే 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు పరుస్తున్న పథకాల పురోగతి, గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రైతులకు సాగునీటి సౌకర్యాలు, పేదలకు గృహ నిర్మాణ పథకాలు, మహిళా సంక్షేమ కార్యక్రమాలు, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహక పథకాలు, వైద్య సేవల మెరుగుదల, రోడ్లు మరియు మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజా పాలనలో పారదర్శకత, వేగవంతమైన సేవలందింపు, ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఐటిడిఎ పీవో రాహుల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ధాన్యం కాలిపోయిన సంఘటన బాధాకరం.
- రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటుంది.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

**డిడి9వార్త / పెద్దపల్లి మే 23:**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్ లో నిన్న గురువారం రోజున ప్రమాదవశాత్తు ధాన్యం మరియు కొంత పంట పొలం దగ్ధమైన సందర్భంగా నష్టపోయిన తోట రామకృష్ణ, తోట రాకేష్ రైతుల వరి ధాన్యం కుప్పలను మరియు ఘటన స్థలాన్ని పరిశీలించి తన వంతు బాధితులకు కొంత నగదు సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్లో రైతు సోదరులైన తోట రాకేష్ కొంత వరి ధాన్యం మరియు రామకృష్ణ రైతుది కొంత పంట పొలం దగ్గం అవడం బాధాకరం అని ఆ ఇద్దరి రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని వరి ధాన్యం కాలిపోయిన రైతు సోదరులు అధైర్య పడవద్దని నష్టపరిహారం సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం మరియు మేము తీసుకుంటున్నామని గుర్తు చేశారు. గాంధీనగర్ లో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారికి తోడుగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ లలిత పరమేశ్వరి" అమ్మవారి ప్రత్యేక పూజ & హోమం కార్యక్రమాలు..

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మణుగూరు సింగరేణి GM రామచందర్ దంపతులు.

**మణుగూరు.మే 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం,సి టైప్, బంగ్లాస్ ఏరియాలో గల "శ్రీశ్రీశ్రీ లలిత పరమేశ్వరి అమ్మవారి" దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట జరిగి 41 రోజులు అయిన సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ మరియు అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు.

అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి శాంతి హోమం నిర్వహించడమైనది.

ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మణుగూరు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ దుర్గం రామచందర్ గారి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,కార్మికులు, మరియు వారి కుటుంబ సభ్యులు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సింగరేణి అధికారులు,సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ అక్కినేపల్లి ప్రదీప్ అయ్యగారు, అలాగే అమ్మవారి భక్తులు భారీగా ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# పీవీ కాలనీ హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఏ.టి యం సేవల్లో తరచూ ఏర్పడే సాంకేతిక సమస్యలు పరిష్కరించి, నగదు అందుబాటులో ఉంచాలి..

- బ్రాంచి మేనేజర్ శివ కృష్ణ ను కలిసి సమస్యలను ప్రస్తావించిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.



**మణుగూరు.మే 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం,పీవీ కాలనీ సింగరేణి హాస్పిటల్ ప్రాంగణంలో కార్మికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఏ టి యం సేవల్లో తరచూ ఇబ్బందులు తలెత్తడం మూలంగా కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు అసౌకర్యానికి గురి అవుతున్నారని,

ఏ టి యం లో నిరంతరం నగదు అందుబాటులో ఉంచి,సాంకేతిక సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని మణుగూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ శివ కృష్ణ ను ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం నాడు స్థానిక బ్రాంచి కి వెళ్లి పలు సమస్యలపై పరిష్కార మార్గం కోరారు. మణుగూరు ఏరియా సింగరేణి ప్రగతిలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మణుగూరు బ్రాంచి సేవలు మరువలేనివి అని, పీవీ కాలనీ ఏరియా ఏ టి యం సేవల్లో తరచూ సాంకేతిక లోపాలు తలెత్తుతుండడం వల్ల ఖాతాదారులకు సమయం వృధాతోపాటు బ్రాంచి సేవలు పై అపనమ్మకం ఏర్పడే ప్రమాదం లేకపోలేదని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలియచేశారు. వారానికి సుమారు 25 లక్షల రూపాయల వరకు పైగా పీవీ కాలనీ ఏరియా ఏ టి యం నుంచి ఖాతాదారులు నగదు డ్రా చేస్తున్నారని, జీతాల సమయంలో వారానికి సుమారు 50 లక్షల రూపాయలు వరకు పైగా నగదు డ్రా చేస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు వినియోగించుకుంటున్నారని అలాంటి సేవలకు అంతరాయాలు ఏర్పడితే బ్యాంక్ బ్రాంచి కి నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదని, నగదు డ్రా లో ఎలాంటి అవాంతరాలు లేకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలియచేశారు. హాస్పిటల్ రహదారి బయట రహదారి వెంబడి ప్రయాణికుల కొరకు బస్ స్టేషన్ నిర్మాణం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక చొరవ చూపాలని ఆయన తెలియచేశారు. ఏరియా టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తుల పై బ్రాంచి మేనేజర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు బోద్దుల ప్రవీణ్ కుమార్ మునిగేల నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# ఆర్జీ1 ఏరియాను సందర్శించిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి. బాలరాజు

- గనులు, స్క్రాప్ యార్డులు, కేబుల్ యార్డుల తనిఖీ
- భద్రతా ప్రమాణాలపై కీలక సూచనలు
- ప్రతి యార్డ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం

**పెద్దపల్లి బ్యూరో, మే 22 (డిడి9 వార్త):**

రామగుండం ఆర్జీ1 ఏరియాను చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి. బాలరాజు సందర్శించి వివిధ గనులు, స్క్రాప్ యార్డులు, కేబుల్ యార్డులను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జీడీకే1 ఇంక్లైన్, జీడీకే2ఎ ఇంక్లైన్, జీడీకే కోల్ మైన్ (నెం.2, 2ఎ & 5) స్క్రాప్ యార్డ్, మినీ సిహెచ్‌పీ కేబుల్ యార్డ్, సెంట్రల్ స్క్రాప్ యార్డ్‌లను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

స్క్రాప్ యార్డుల చుట్టూ పూర్తి స్థాయి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, కేబుల్ యార్డులకు కూడా రక్షణ చర్యలు చేపట్టి గనుల చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించాలని సూచించారు. ప్రతి స్క్రాప్ యార్డ్, కేబుల్ యార్డ్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని



ఆదేశించారు.

అలాగే ప్రతి గనిలో స్క్రాప్, పాత కేబుళ్లు అధికంగా నిల్వ ఉంటే వెంటనే వాటిని సెంట్రల్ స్టోర్‌కు తరలించాలని సూచించారు.

పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే విజిల్ వేస్తూ అప్రమత్తంగా ఉండాలని, పై అధికారులకు సమాచారం అందించాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ తనిఖీలలో యం. వీరారెడ్డి, మహమ్మద్ అక్బర్ అలీ, ఎం. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# ఎన్‌టీపీసీలో స్వచ్ఛత సందేశంతో ప్రభాత్ ఫెరీ

- స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాలకు ఘన ప్రారంభం
- పరిశుభ్రత మనందరి బాధ్యత : రాఖీ సమంత
- ఉత్సాహంగా పాల్గొన్న జెమ్ బాలికలు, ఉద్యోగులు

**పెద్దపల్లి బ్యూరో, మే 22 (డిడి9 వార్త):**

ఎన్ టి పి సి ఆధ్వర్యంలో స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ టౌన్‌షిప్‌లో ఘనంగా ప్రభాత్ ఫెరీ నిర్వహించారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చందన్ కుమార్ సమంత, రాఖీ సమంత ప్రారంభించారు. వారి పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, పరిశుభ్రత పట్ల సంస్థ నిబద్ధతను చాటిచెప్పింది. ప్రభాత్ ఫెరీలో జనరల్ మేనేజర్లు, దీప్తి మహిళా సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో ఎన్‌టీపీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ టౌన్‌షిప్ అంతటా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ బాలికల ఉత్సాహభరిత భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి క్రమశిక్షణ, చైతన్యం, నాయకత్వ లక్షణాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని వారు చాటిచెప్పారు. స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాలకు ఈ ప్రభాత్ ఫెరీ మంచి ఆరంభంగా నిలిచిందని, పరిశుభ్రతను జీవన విధానంగా మార్చుకోవాలనే సంకల్పాన్ని ఎన్‌టీపీసీ రామగుండం మరోసారి స్పష్టం చేసిందని నిర్వాహకులు తెలిపారు.



# గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి...

**మే 22 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల పరిధిలోని ఆలుబాక గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పాలెం గ్రామానికి చెందిన రేగ పిడుగయ్య (62), వృత్తి రీత్యా కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

తేది: 21.05.2026 ఉదయం సుమారు 09:00 గంటల సమయంలో తన కుటుంబ సభ్యులను చూడటానికి బర్రెబొంద గ్రామానికి వెళ్లిన పిడుగయ్య, అనంతరం అక్కడి నుండి నడుచుకుంటూ తిరిగి పాలెం గ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో ఆలుబాక గ్రామ శివారులో వెంకటాపురం వైపు వెళ్లే రోడ్డుపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర రక్త గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.

ఈ రోజు అనగా తేది: 22.05.2026 ఉదయం సుమారు 11:00 గంటలకు స్థానికులు రోడ్డుపై మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి కుమార్తె వాసం పార్వతి ఫిర్యాదు మేరకు వెంకటాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనం మరియు డ్రైవర్‌ను గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తున్నామని ఎస్.హెచ్.ఓ తెలిపారు.



# జీలుగ (పచ్చిరొట్ట) విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన PACS చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు..

- రైతులందరూ జీలుగ విత్తనాలను తమ పొలాల్లో వేసుకొని భూసారాన్ని పెంచుకోవాలని సూచన.

**మణుగూరు.మే 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) కార్యాలయం వద్ద శుక్రవారం నాడు మండలం లోని రైతు సోదరులకు పచ్చిరొట్ట (జీలుగ) విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సోదరులందరూ ఈ పచ్చిరొట్ట (జీలుగ) విత్తనాలను తమ భూమిలో వేసుకుని భూసారాన్ని పెంచుకోవాలని తెలియచేశారు. జీలుగ విత్తనాల 30 Kg ల బస్తా అసలు ధర రూ 4905. రైతులకు 50% సబ్సిడీ పై 2452 రూ. చెల్లించి పొందవచ్చు అని ఆయన తెలిపారు. రైతులు విత్తనాల కోసం వచ్చేటప్పుడు పట్టదారు పాసు బుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రావాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో PACS చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, డైరెక్టర్ తెల్లం నరసింహారావు,గుమ్మల రాంబాబు,CEO సునీల్,ADA తాతారావు,AO రాహుల్ రెడ్డి,AEO లక్ష్మణ రావు మరియు సిబ్బంది, రైతు సోదరులు సొందే బాలరాజు, మల్లిడి శ్రీనివాసరావు,కొమరం పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు మజ్జిగ మరియు నిమ్మరసం ప్యాకెట్లు పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు..

**మణుగూరు.మే 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) కింద మద్దులగూడెం గ్రామంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు మజ్జిగ మరియు నిమ్మరసం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు ఎస్కే రహీం పాషా, ఉకే కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు భాగం రవి, ఎండి యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలపై ఎమ్మార్వోకు వినతి

**జనగామ మే 22 (డిడి 9 వార్త ) బ్యూరో**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలు, ఆలస్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తరుగు పేరుతో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని పేర్కొంటూ, వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని మండల ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న), జఫర్గడ్ మండల ప్రధాన కార్యదర్శి అన్నేపు రమేష్ పాల్గొన్నారు. అలాగే కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అబ్బరబోయిన యాకస్వామి, మారేపల్లి రవి, గిరగాని యాదగిరి గౌడ్, అలిమ మధు తదితరులు హాజరయ్యారు.

# పంట వ్యర్థాలు కాల్చవద్దు : ఎస్సై నరేష్ హెచ్చరిక

**జనగామ మే 22(డిడి 9 వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలంలోని రైతులు పంట వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై నరేష్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మంటలు వేగంగా వ్యాపించి ఆస్తి, ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.



రైతులు అప్రమత్తంగా వ్యవహరించి పంట వ్యర్థాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంట వ్యర్థాలను కాల్చి ప్రమాదాలకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# అక్రమ దందాలకు కేరఫ్ అడ్రెస్ దాసరి మనోహర్ రెడ్డి

- **రైతులను లుచ్చాగాళ్ళు అంటావా.**
- **బేషరుతుగా మాజీ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి.**
- **లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయి.**
- **మీడియా సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మే 23:**

పెద్దపల్లి నియోజకవర్గంలో అక్రమ దందాలకు కేరఫ్ అడ్రెస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డినేనని పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం ఆర్కే గార్డెన్స్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..అబద్ధాలు, అవాస్తవాలతో నిన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మిల్లర్స్ తో కుమ్మక్కై తరుగు పేరుతో ధాన్యం కటింగ్ చేసి రైతులను దోచుకున్నది దాసరి మనోహర్ రెడ్డి. ఇసుక కాం ట్రాక్టర్ దగ్గర డబ్బులు తీసుకొని అక్రమ దందాకు తెర లేపింది దాసరి మనోహర్ రెడ్డి. ఉచితంగా ఇచ్చే మట్టిని అక్రమ మట్టి వ్యాపారులతో కుమ్మక్కై మట్టి దందాకు తెరలేపింది నువ్వు కాదా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని ప్రశ్నించారు. 10 సంవత్సరాల పాలనలో పెద్దపల్లి సహజ వనరులు దోచుకున్న ఘనత ఆయనకే దక్కుతుంది ఇలా అక్రమాలకు కేరఫ్ అడ్రెస్ అయ్యిన మాజీ ఎమ్మెల్యే ప్రజా నాయకుడు మా విజ్జన్న పై నోటికి ఎంత వస్తే అంతా మాట్లాడితే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పన్నపేటలో రైతులు నిన్ను చెప్పులు లేకుండా పరిగెత్తించింది వాస్తవం కాదా అని అదే విషయం మా విజ్జన్న అంటే నిన్న ప్రెస్ మీట్లో

రైతులను పట్టుకొని లుచ్చాగాళ్ళు అంటావా. నీకు రైతులంటే అంతా చులకన అని రైతులకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆగగడుగున రైతులు నిన్న అడ్డుకుంటారని హెచ్చరించారు. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా విధ్వంసం చేసి, వనరులను కొల్లగొట్టిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణ రావు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే అబద్ధాల పార్టీ అని, ఓటమి భయంతో రెండున్నరేళ్లు కుంభకర్ణ నిద్ర పోయిన మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజల్లో ఉనికి చాటుకోవడానికి కల్లిబొల్లి కబుర్లు చెబుతూ ప్రెస్ మీట్లు పెట్టడం హేయమైన చర్య అని మండిపడ్డారు. గత పదేళ్ల దాసరి పాలనలో జరిగిన అవినీతిని తాము ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తూ, గ్రామ గ్రామాన గుడుల్లో ప్రమాణం చేయడం కాదని, ధైర్యముంటే పెద్దపల్లి నడిబొడ్డున ఉన్న ముత్యాల పోచమ్మ ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని బహిరంగ సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే చేసిన వనరుల దోపిడీని తాము పేపర్ రూపంలో నిరూపిస్తామని, ఒకవేళ నిరూపించకపోతే కాంగ్రెస్ శ్రేణులమంతా ముక్కు భూమికి రాసి క్షమాపణ చెబుతామని, దీనికి ఏ తేదీన వస్తావో తేల్చుకోవాలని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో సాగిన అక్రమాలను ఎండగడుతూ, ఆనాడు నియోజకవర్గంలో ఇసుక కావాలన్నా రూ. 3,000 నుండి రూ. 4,000 వసూలు చేసి పేదలను ఇబ్బంది పెట్టారని, లారీలతో హైదరాబాద్‌కు అక్రమంగా తరలించి దొరికిపోయిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేదని ఆరోపించారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేదలకు ఉచితంగా ఇసుక, మట్టి సరఫరా అవుతుంటే చూసి ఓర్వలేకనే ఈ విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. అలాగే గత హయాంలో సుల్తానాబాద్ నుండి పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాలతో పాటు కనీసం పోస్ట్‌మార్టం గది లేకుండా తరలించేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు చొరవతో మళ్లీ పోస్ట్‌మార్టం గదిని నిర్మించి, రెవెన్యూ కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చామని గుర్తుచేశారు. నియోజకవర్గంలో కేవలం 30 శాతం కొనుగోళ్లు జరిగాయన్న ప్రతిపక్షాల విమర్శలను కొట్టిపారేస్తూ, ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిందని, కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కల్లాల వద్ద ఉండి రైతులకు అండగా నిలిచారని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న విజయరమణ రావు నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుందని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్లు నూగిళ్ళ మల్లయ్య , బిరుదు రాధాకృష్ణ, బిరుదు కృష్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు కూర మల్లారెడ్డి, మినుపాల ప్రకాష్ రావు, మాజీ ఎంపిపి గొపగాని సారయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, గంజా నవేణి సదయ్య, రామిడి తిరుపతి రెడ్డి, గాజుల రాయమల్లు, దుగ్యాల సంతోష్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, ధాన్యకు దామోదర్ రావు, చిలుక సతీష్, మంతని నర్సింగ్, అరుకూరి సంతోష్, అర్షణపల్లి వెంకటేష్ రావు, ఆలా సుమన్ రెడ్డి, రెడ్డి రజనికాంత్,ముడుసు సమ్మిరెడ్డి, జడల రాజు, పూదరి మహేందర్,దొడ్డుపల్లి జగదీష్,పురెళ్ల సుధాకర్, అన్నీడి భాస్కర్ రెడ్డి, పాగల శ్రీకాంత్, సుధామల్ల అమరీష్,మోలుగురి కామల్, ఎండి.నదీమ్, ఆదిల్ ఖాన్ యపా, సూత్రం పరమేష్, పన్నాల రాములు నర్ల కుమార్, వంశీ రావు, అమ్మరి శెట్టి రాకేష్, ఈర్ల శకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ భూ స్కామ్‌పై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమాధానం చెప్పాలి

- **రూ.1000 కోట్ల ప్రభుత్వ భూముల వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలి**
- **రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు'మైలార్దేవపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్**
- **తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్**




**రాజేంద్రనగర్ మే 22 డిడి 9 వార్త**

నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండలంలో 1000 కోట్ల భారీ భూ కుంభకోణం జరిగిందని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మైలార్దేవపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలంలో రూ.1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అక్రమంగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం వెనుక పెద్దల హస్తం ఉందని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఈ వ్యవహారంపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. “ఇంత పెద్ద భూ వ్యవహారం జరుగుతుంటే ఎమ్మెల్యేకు తెలియకపోవడం అసంభవం. తెలిసి కూడా మౌనంగా ఉంటే అది మరింత అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఒక సొసైటీ వైస్ చైర్మన్ తాను సీఎం సన్నిహితుడినని చెప్పుకుంటూ నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నియోజకవర్గంలో జరుగుతున్న ఈ వ్యవహారాన్ని అడ్డుకోలేకపోతే,ఆయన డమ్మీ ఎమ్మెల్యేగా మారిపోయారా.?అని ప్రశ్నించారు.మండలంలోని సర్వే నంబర్లు 172 నుంచి 180 వరకు ఉన్న ప్రభుత్వ భూములతో పాటు,సర్వే నంబర్ 626/1 పరిధిలోని వివాదాస్పద భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం వెనుక భారీ అవినీతి జరిగిందన్నారు. ప్రభుత్వ భూములపై నిర్ణయాలు తీసుకోవాలంటే కలెక్టర్ ద్వారా ప్రభుత్వ అనుమతి అవసరమని,కానీ తహశీల్దార్ స్వయంగా ప్రొసీడింగ్స్ జారీ చేయడం అనేక అనుమానాలకు దారితీస్తోందన్నారు.ఇప్పటికే 94 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు బదలాయించారని, మరో 176 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ వ్యవహారంపై ఏసీబీ విచారణ జరుగుతోందని సమాచారం వస్తోందని,కానీ కేవలం అధికారులను మాత్రమే బలిపశువులను చేసి అసలు సూత్రధారులను తప్పించకూడదన్నారు .ఈ స్కామ్‌పై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా జారీ చేసిన 94 ఎకరాల ప్రొసీడింగ్స్‌ను వెంటనే రద్దు చేసి,మిగిలిన ప్రభుత్వ భూములకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తన నియోజకవర్గంలో ఇంత పెద్ద భూ వ్యవహారం జరుగుతున్నా అడ్డుకోలేకపోయినందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నైతిక బాధ్యత వహించాలని,లేదా ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ప్రజల ముందుకు వచ్చి స్పష్టం చేయాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.



# వాజేడు మండలంలో కాంగ్రెస్ పార్టీలో ఏడు కుటుంబాల చేరిక

**వాజేడు మే 22 (డిడి9 వార్త):•**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ఎడుజర్లపల్లి గ్రామానికి చెందిన ఏడు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. భారతీయ జనతా పార్టీ వార్డు సభ్యురాలు అట్టం సుభద్ర ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది.

కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటుంబాలకు ములుగు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకుడు కాకర్లపూడి విక్రాంత్ పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడంతో అనేక మంది కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, సంఘ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు, వాజేడు నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, ఎస్కే కాజా వలి, చెన్న మోహన్ రావు, అట్టం సమ్మయ్య, బాలకృష్ణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెసా గ్రామసభలకు హాజరైన అధికారుల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..

- **జై ఆదివాసి యువశక్తి జిల్లా అధ్యక్షురాలు కొడిపె నయోమి.**

**మే22 డిడి9 వార్త వెంకటాపురం.**

16 5 2026, 19 5 2026 రోజులలో వెంకటాపురం మండలంలో పేసా చట్టాన్ని ఉల్లంఘించి పేసా గ్రామ సభలకు హాజరైన అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్: 4(1) ప్రకారం చట్టాన్ని ఉల్లంఘించి దుర్వినియోగం చేసినందుకు సదరు అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, అలాగే చట్ట ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు తో పాటు సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని జై ఆదివాసి యువశక్తి జిల్లా అధ్యక్షురాలు కోడి పెనయోమి గారు జిల్లా కలెక్టర్ ను మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గారిని డిమాండ్ చేశారు. పేసా చట్టంలోని సెక్షన్: 4(1) ప్రకారం ఓటు హక్కు లేని ఆ గ్రామానికి సంబంధంలేని ఏ అధికారి గాని ఏ వ్యక్తి కానీ పాల్గొన డానికి వీలులేదని చట్టంలో స్పష్టంగా పేర్కొనబడినా ఏజెన్సీ చట్టాలపై అవగాహన లేని అధికారులు దౌర్జన్యంగా మా ఆదివాసి చట్టాలను దుర్వినియోగ పరుస్తూ అమాయక ఆదివాసీల యొక్క స్వయం నిర్ణయాధికారాన్ని కాలరాస్తూ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని ఆమె తీవ్రంగా విమర్శించారు. మీకు చేతనైతే ఇక్కడి చట్టాలను గౌరవించి ఆదివాసీల అభ్యున్నతికి పాటుపడాలని లేనిపక్షంలో ఇక్కడి నుండి వెళ్లిపోవచ్చని ఆమె హితవు పలికారు. మా చట్టాలను ధిక్కరిస్తూ మా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామంటే జై ఆదివాసి యువశక్తి చూస్తూ ఊరుకోదని తప్పు చేసిన అధికారులను ఖచ్చితంగా కోర్టు మెట్లు ఎక్కించి శిక్షపడేలా చేస్తామని నయోమి ఘాటుగా హెచ్చరించారు.



# పినపాక నియోజకవర్గంలో రూ.2 కోట్ల 15 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని వెల్లడి.**



**మణుగూరు.మే 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం నాడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనంగా శంకుస్థాపనలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆదర్శనగర్‌లో రూ.44.15 లక్షలతో, మామిడి తోట ఆదర్శనగర్‌లో రూ.47.10 లక్షలతో, శివలింగాపురంలో రూ.44.20 లక్షలతో, మణుగూరు పట్టణంలో రూ.47 లక్షలతో డ్రైనేజీ మరియు మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా పీకే1 సెంటర్ ప్రాంతంలో రూ.33 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.మొత్తం సుమారు రూ.2 కోట్ల 15 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులు మణుగూరు మున్సిపాలిటీ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, శాశ్వత రహదారులు, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే డ్రైనేజీ వ్యవస్థలు కల్పించేందుకు ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు మంజూరు చేస్తోందన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని, పినపాక నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, కురం రవి, S గణేష్ రెడ్డి, 14 వైర్ అధ్యక్షులు దుగ్గంపూడి, పాతూరి వెంకన్న, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, జర్పుల జగన్, కొర్లకుంట అప్పారావు, బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇటీవల విడుదలైన ఎప్‌సెట్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరచిన సింగరేణి కార్మికుడి కుమార్తె బి అశ్విత..

- **చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలను తెలిపిన ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**



**మణుగూరు.మే 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు సింగరేణి.

ఇంజనీరింగ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2026 ఇటీవల విడుదలైన ఫలితాల్లో మణుగూరు సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌లో ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న గురు ప్రవీణ్ కుమార్ కుమార్తె బి అశ్విత ఇంజినీరింగ్ విభాగంలో 716వ ర్యాంక్ సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచింది. ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన మణుగూరు సింగరేణి నుంచి వెలుగొందిన ఈ విజయంతో స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

సింగరేణి సంస్థలో విధుల పట్ల అంకితభావం, క్రమశిక్షణ, సమయపాలనకు పేరుగాంచిన ఉద్యోగిగా గురు ప్రవీణ్ కుమార్‌కు మంచి గుర్తింపు ఉంది. కష్టపడితేనే ఫలితం వస్తుందనే తండ్రి జీవన విధానాన్ని ఆదర్శంగా తీసుకున్న అశ్విత కూడా చదువులో అదే నిబద్ధత ప్రదర్శించింది. ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదువుకు సమయం కేటాయిస్తూ, లక్ష్యాన్ని ముందుంచుకొని కష్టపడి సాధన చేయడంతో ఈ విజయాన్ని అందుకుంది.

పాఠశాల దశ నుంచే ఇంజినీరింగ్ రంగంలో రాణించాలని సంకల్పించుకున్న అశ్విత, సమయాన్ని సక్రమంగా వినియోగించుకుంటూ అధ్యాపకుల సూచనలు, తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని బలంగా మార్చుకుంది. సామాన్య కుటుంబం నుంచి వచ్చినప్పటికీ పట్టుదల, క్రమశిక్షణ, కఠోర శ్రమ ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ఆమె నిరూపించింది.

ఈ సందర్భంగా మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి అశ్వితను అభినందించారు. శాలువాతో సత్కరించి మిఠాయిలు అందజేసి ఆమె ప్రతిభను కొనియాడారు. సింగరేణి కార్మిక కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని ఇంత మంచి ర్యాంక్ సాధించడం ఏరియాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

అశ్విత భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని వారంత ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, జంగం రాజ్ కుమార్, మస్తాన్, ప్రవీణ్ కుమార్, కమటం పరమేష్, పి కె నాగరాజు, వర్క్ షాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షఫియా మస్జిద్ సదర్ గా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..

- **ముస్లిం సోదరుల ఏకగ్రీవ నిర్ణయంతో మళ్లీ సదర్‌గా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.**
- **కులమతాలకు అతీతంగా సేవలందిస్తున్న నాయకత్వానికి ముస్లిం సోదరుల మద్దతు..**



**మణుగూరు.మే 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, కరకగూడెం మండల కేంద్రంలోని షఫీయా మస్జిద్ లో శుక్రవారం ప్రత్యేక నమాజ్ అనంతరం, కమిటీ విషయంలో మార్చి 20వ తేదీన ఉద్దేశపూర్వకంగా నూతన కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ, ఈరోజు వరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ముస్లిం సోదరులు అభిప్రాయం వ్యక్తం చేస్తూ, నాటి నుంచి నేటి వరకు అహర్నిశలు కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తూ, పేద ధనిక అనే తేడా లేకుండా అందరి మంచి చెడుల్లో అండగా నిలుస్తున్న సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ నే మళ్లీ షఫీయా మస్జిద్ సదర్‌గా కొనసాగించాలని ముస్లిం సోదరులు ఏకగ్రీవంగా కోరుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు, యువకులు కలిసి సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ గారిని షఫీయా మస్జిద్ సదర్‌గా ఎన్నుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

ముస్లిం పెద్దలు, కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.